




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 22, సెప్టెంబర్ 2025


# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో

- ఘనంగా ప్రారంభమైన పూల సంబురం
- తొమ్మిది రోజులు జరిగే అతిపెద్ద పండుగ





2 లో..

మణుగూరు ఆర్.సి,
సూర్య (మేజర్ న్యూస్)-

ఎవరైనా..ఎక్కడైనా దేవుళ్ళను పూజించాలంటే పూలతోనే పూజిస్తాము. కానీ దేవుడిని పూజించే పూలకే పండుగ చేసే ఘనత ఒక్క తెలంగాణాకే దక్కింది. చిన్న..పెద్దా తేడా లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆట,పాటలతో మహిళలు వైభవంగా జరుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ.తీరొక్క పూలతో ఒక్కో రోజు.. ఒక్కో రకంగా అందంగా పూలతో పేర్చి పూజిస్తారు.ఈ పండుగ అమావాస్యతో ప్రారంభమయ్యి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది.బతుకమ్మ సంబరాలు ప్రారంభం కావడంతో ఆదివారం అమావాస్య సందర్భంగా ఎంగిలిపూల బతుకమ్మతో పండుగ ప్రారంభమైంది.సింగరేణి ప్రాంతమైన మణుగూరు ఏరియాలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ మొదటి రోజు కావడంతో మణుగూరు పట్టణంలో పూల సందడి నెలకొంది. ముఖ్యంగా బతుకమ్మను పేర్చే తంగేడు, గునుగు, తామర, బంతి, టేకు, చామంతి ఇలా అనేక రకాల పూల అంగడులు వెలిశాయి.



## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



2 లో..

## రైతులకు సకాలంలో యూరియా పంపిణీ

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



2 లో..

## భద్రాచలంలో ఎస్.పి బాలసుబ్రమణ్యం సంగీత లహరి



2 లో..

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



## కలెక్టరేట్ లో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



ఖమ్మం సూర్య బ్యూరో : తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది. కలెక్టరేట్ లో మహిళలు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



2 లో..

# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం కాంగ్రెస్ లో చేరికల జోరు లి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 40 కుటుంబాల చేరికపాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి పెరుగుతున్నది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం వివిధ పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా పంపిణీ...



**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్-21** : వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పిఏసిఎస్ )26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రాచలంలో ఎస్.పి బాలసుబ్రమణ్యం సంగీత లహరి



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం కూనవరం రోడ్డు సాయిబాబా టెంపుల్ రోడ్డులో గల గుప్త ఫంక్షన్ హాల్ లో స్వర్గీయ ఎస్.పి బాలసుబ్రమణ్యం వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో నటరాజ్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంగీత లహరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం జరిగిన సంగీత లహరి కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం తెలంగాణ హైకోర్టు జడ్జి భీమపాక నగేష్ మాట్లాడుతూ గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం ఎన్నో వేల పాటలు తన గాత్రంతో పాడి తెలుగువాడి ఖ్యాతిని ముందుకు నడిపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రంలో నేను జన్మించిన నా స్వగ్రామములో ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది కూడ ఇంతకంటే ఘనంగా సంగీత లహరి కార్యక్రమాన్ని జరుపుకుందామని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం వలన బయట ప్రపంచానికి తెలియని కళాకారులను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్స్ వారికి సహకరించినటువంటి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే పద్యంలో ఈ సంగీత లారీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్ స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావును కార్యక్రమ నిర్వాహకులు నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్స్ బృందం వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి, డా, విజయరావు, డా, ఉదయ్, బూర్గంపాడు మాజీ జడ్పిటిసి శ్రీలత,గాయని గాయకులు, సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో





తొమ్మిది రోజుల పాటు పల్లెల్లో ,పట్టణాల్లో జరిగే బతుకమ్మ పండుగకు ఎక్కడెక్కడో ఉన్న ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఎంతో ఆనందంగా జరుపుకుంటారు.

**-తొమ్మిది రోజులు జరిగే పూల పండుగ**

తెలంగాణా సంస్కృతి,సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మను తొమ్మిది రోజులు ప్రత్యేకమైన పేర్లతో పిలుస్తారు. తొలిరోజు ఎంగిలి బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ,ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఏ ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ చివరగా తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. తొమ్మిదో రోజు దసరా పండగ ముందు వచ్చే సద్దుల బతుకమ్మను అత్యంత పెద్దగా పేర్చి తమ భక్తిని చాటుతారు.ఊరిలోని ఆడపడుచులందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలను పాడి మేళ తాళాలతో ఊరేరింపుగా గంగమ్మ ఒడిలోకి చేర్చుతారు.

-బతుకమ్మ చారిత్రక గాధ

చోళ దేశాన్ని ధర్మాంగదుడు అనే రాజు పాలించేవాడు.అతని భార్య సత్యవతి వారికి నూరుమంది కుమారులు వాళ్లంతా యుద్ధాలలో చనిపోతారు. అప్పుడు ఆ రాజ దంపతులు తీరని దుఃఖంతో లక్ష్మీ దేవిని గురించి తపస్సు చేస్తారు.తపస్సుకు మెచ్చి ఆమె ప్రత్యక్షమై ఒక కుమార్తెను ప్రసాదిస్తుంది.పుట్టిన బిడ్డను ము మునులంతా నిండు నూరేళ్లు బతుకమ్మ అని దీవిస్తారు.ఇలా అనేక పురాణ గాధలు బతుకమ్మకు ఉన్నాయి.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఇట్టి వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను, అనుబంధాలను గుర్తుచేస్తూ, ప్రకృతి ని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని తెలిపారు.

ఈ వేడుకల్లో కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న, సీడీపీవో లు, కలెక్టరేట్ మహిళా అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 22, సెప్టెంబర్ 2025

# అశ్వారావుపేటలో ఆదివాసీల పోరుగర్జన



అశ్వారావుపేటటౌన్,సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ పోరుగర్జన భారీ ర్యాలీలో వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధతలేని లంబాడీ, సుగాలి,బంజారా జాతులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదివాసి సంఘాల ఆదేశాలతో వేలాది మంది ఆదివాసీలు పోరుగర్జన మహాసభలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తొమ్మిది జాతులనుండి వేలాదిగా వచ్చిన ఆదివాసీలు గిరిజన సాంప్రదాయ వస్త్రధారణలతో, కొమ్ము నృత్యాలతో, విల్లంబులు పట్టుకుని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనీ నినాదాలు చేస్తూ భద్రాచలం రోడ్ నుండి ఖమ్మం రోడ్ లోని గోండు బొబ్బిలి కొమరం భీమ్ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం పొరుగర్జన మహా సభలో పాల్గొన్నారు. ఈ మహాసభలో ఆదివాసీ నాయకులు డాక్టర్ మైపతి



అరుణ్ కుమార్, చుంచు రామకృష్ణ, ఊకే రవి, దారబోయిన రమేష్,ఏపీ ఆదివాసీ నాయకులు మడకం వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు కావస్తున్నా ఇప్పటికీ గిరిజన జాతులను పాలకులు మోసం చేస్తూనే ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం లో గాని కేంద్ర ప్రభుత్వం లో గాని రిజర్వేషన్లలో గిరిజన జాతులకు ఎంత వాటాయిస్తున్నారన్నది రాజకీయ నాయకులు పునః పరిశీలన చేసుకోవాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కులు మన గడపకు చేరడానికి వలస జాతులు అడ్డుకుంటున్నాయని, లంబాడి, సుగాలి బంజారా జాతులను ఎస్టీ జాబితా నుంచి పూర్తిగా తొలగించినప్పుడు మాత్రమే ఆదివాసి జాతులకు న్యాయం జరుగుతుందని, కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఈ మూడు జాతులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఓట్ల రాజకీయం చేస్తూ రాజకీయ నాయకులు ద్వంద వైఖరి గాని అవలంబిస్తే ఈసారి గిరిజన జాతులు మొత్తం ఓట్లు వేసేటప్పుడు తమ సత్తా ఏంటో చూపిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి 9 తెగలు: గోండ్, కోయ, నాయకపోడు, పర్ధాన్, కోలా%శీ%, ఆంధ్, తొటీ, కొండ రెడ్డి, చెంచు సంబంధించిన ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రా వసంతరావు అత్త దశదినకర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన మంత్రి తుమ్మల బంధువు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్ర వసంతరావు అత్త నందిన సూర్యావతి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందగా పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని చాగల్లు గ్రామంలో ఆదివారం కుటుంబ సభ్యులు దశదినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత, టెక్స్ టైల్స్, శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సూర్యావతి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటిసి, ఉమ్మడి జిల్లాల సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు,మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసాని నాగప్రసాద్, దొడ్డా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల వేతనాలు విడుదల చేయండి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణలో ప్రాముఖ్యత కలిగిన పండుగలలో దసరా పండుగ ఒకటి తెలంగాణ ప్రజలు, కార్మికులు ఇతర శ్రమజీవులు ఘనంగా జరుపుకునే దసరా పండగ కావున గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీలలో బడుగు బలహీన వర్గాల పేదలు గ్రామపంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీలను శుభ్రపరుస్తూ చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు సుమారుగా మూడు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, ఈ దసరా పండుగ సందర్భంగా వాటిని విడుదల చేయడం మూలాన వారి కుటుంబాలు అన్ని రకాల ప్రజలతోపాటు పండగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారని అన్నారు. లేనియెడల వారి కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఉందని కావున సంబంధిత అధికారులు వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్‌టియు)ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రజావాణి రద్దు

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించనుండటంతో, జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రేపు జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

## నమస్తే విలేకరికి పరామర్శ...ఆర్థికసాయం

బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్)- బూర్గంపాడు మండల నమస్తే తెలంగాణ విలేకరి మందపాటి వెంకటరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్ కాగితపు వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కుడికాలు(పోలియో) తొడ వద్ద ఎముక విరిగింది. శస్త్ర చికిత్స అనంతరం సారపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా తోటి విలేకరులతో కలిసి పరామర్శించారు. అసలే కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ఈ రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మరింత కుంగ తీసింది. అనంతరం వెంకటరెడ్డి కుటుంబానికి జిల్లాలోని కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గంలోని ఆయన మండల నమస్తే తెలంగాణ విలేకరుల నుంచి కొంత మొత్తంరూ. 15వేలు సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు.



## మంత్రులను కలిసిన ఆత్మకమిటి చైర్మన్ సుంకవల్లి



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు ను తెలంగాణ ప్రభుత్వం ఆత్మకమిటీ చైర్మన్ గా ఇటీవలే ప్రకటించింది. ఇందులో భాగంగా ఆయన హైదరాబాదులో పలువురు మంత్రులను కార్పొరేషన్ చైర్మన్ లను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటుగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తుమ్మ రాంబాబు,మిండ హరిబాబు,చిన్నం శెట్టి సత్యనారాయణ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరలు మహిళలందరికీ అందించాలి

### -మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- బతుకమ్మ చీరలు మహిళలందరికీ అందించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు, మహిళా సంగం నాయకురాలు మునిగడప పద్మ ప్రజా ప్రభుత్వానికి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఒక్క డ్వాక్రా గ్రూపు మహిళలకు మాత్రమే చీరలు ఇస్తామంటే మిగతా మహిళల ల సంగతి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలు దాటిన మహిళలు డ్వాక్రా గ్రూపు నుండి తప్పించడం జరిగిందని అలాగే గ్రూపులో సభ్యులుగా లేని మహిళలు చాలామంది ఉన్నారని అన్నారు. పండుగ పూట మిగతా మహిళలు బాధపడే అవకాశం ఉందని తక్షణమే ప్రభుత్వం పునరా ఆలోచన చేసి గతంలో మాదిరిగానే మహిళలందరికీ నాణ్యమైన బతుకమ్మ చీరలు పంపిణీ చేసి ప్రజా ప్రభుత్వం మహిళలపై ఉన్న గౌరవాన్ని చాటుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# పేదింటి బిడ్డకు ఎంబీబీఎస్ సీటు

- అభినందించిన శ్రీ వశిష్ట జూనియర్ కాలేజ్ మియాపూర్ యాజమాన్యం
-ఆనందంలో తండ్రి బూరుగడ్డ సత్యనారాయణ



**పినపాక, సూర్య(మేజర్ న్యూస్)** –మండలపరిధిలోని మద్దెల గూడెం గ్రామానికి చెందిన పేదింటి బిడ్డకు నీట్ 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రభుత్వ వైద్య కళాశాల వికారాబాద్‌లో ఫ్రీ ఎంబీబీఎస్ సీటును సాధించాడు,. వివరాలకు వెళితే పినపాక మండలం మద్దెల గూడెం గ్రామానికి చెందిన బూరుగడ్డ సత్యనారాయణ కుమారుడు బూరుగడ్డ జగదీష్ 2025 మెడికల్ ఎంట్రన్స్ లో కేటగిరి 208 ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు. తన తండ్రి ఒక సాధారణ వ్యవసాయ కూలీ చిన్న చిన్న వ్యవసాయ పనులు చేస్తూ, కొడుకుని ఎంబిబిఎస్ డాక్టర్ చేయాలనే తన తండ్రి కలను నిజం చేస్తూ బూరుగడ్డ జగదీష్ మెడికల్ సీట్ సాధించి తన తండ్రికి మెడికల్ సీటు రూపంలో గిఫ్ట్ ఇచ్చి వారి కుటుంబంలో ఆనందాన్ని నింపాడు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ, చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసించిన బూరుగడ్డ జగదీష్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు, తర్వాత చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసాన్ని కొనసాగించారు, అనంతరం శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్లో నీట్ ఎంట్రెన్స్ కోచింగ్ తీసుకొని, ప్రభుత్వ మెడికల్ కళాశాల వికారాబాద్‌లో ఫ్రీ వైద్య సీటును సాధించి, ప్రతిభ ఉండాలే కానీ పేదరికం లో చదివిన విద్యార్థులు తక్కువేం కాదంటూ జగదీష్ నిరూపించాడు, కుటుంబం పేదరికంలో ఉన్నప్పటికీని మొక్కవోని దీక్షతో పట్టుదలతో తండ్రి కలను సహకారం చేస్తూ, వైద్య (ఎమ్‌బిబియస్) సీట్ సాధించటం ఆ కుటుంబం సంతోషించే విషయం, నీట్ 2025 ఎంట్రెన్స్ క్వాలీఫై అయ్యి ఎమ్ బి బి యస్ సీటు సాధించిన భూరుగడ్డ జగదీశ్ కుటుంబ సభ్యుల తోపాటు స్నేహితులు, వారి బంధువులు, శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్ యాజమాన్యం చైర్మన్ ప్రమీల రాణి, జనరల్ మేనేజర్ వంశీ చందు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉపేందర్, ప్రిన్సిపాల్ నవీంద్ర అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బూరుగడ్డ జగదీశ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి ఇష్టంతో చదివితేనే ఏదైనా సాధించగలమని దీని అంతటికీ శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్ యాజమాన్యం అందించిన కోచింగే కారణం అని తెలిపారు.

## బతుకమ్మ ఘాట్ల ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ బి.నాగరాజు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– దసరా ఉత్సవాల్లో భాగంగా మహిళ లు అత్యంత వైభవంగా తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ సంబరాలు, దీనిలో భాగంగా ప్రతిరోజు బ్రతుకమ్మ సంబరం పూర్తయిన తర్వాత బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నీటిలో విడుస్తారు. ఈ ఘట్లు అశ్వరావుపేటలో దొంతి కుంటచెరువు, కోనేరు చెరువు రెండు కలవు. వీటిని మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు ఆధ్వర్యంలో జెసిబి తో మరమ్మత్తులు చేయించటం, శానిటైజేషన్ చేస్తుండటంతో మున్సిపల్ కమిషనర్ ఆ పనులను పరిశీలించారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా యస్ ఓ టూ జి.యం రామస్వామి, డి.జి.యం.(పర్సనల్) అజ్మీర తుకారాం వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా ఏరియా వర్క్ షాప్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్, డెత్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వారిని ఏక మొత్తంలో డబ్బు తీసుకునే వారిని డబ్బులు ఇప్పించే విధంగా అలాగే ఉద్యోగం కోసం వెళ్లే వారికి వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. డీజీఎం ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, డి.జి.యం (యఫ్, ఏ) మధు బాబు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి.అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ వి.అజయ్, అపర్ణ, కే.రత్నకుమార్, ఎల్.మధు తదితరులు పాల్గొన్నారు అని అజ్మీర తూకారం అన్నారు.

## భారీ ఈదురు గాలులతో నేలమట్టమైన మొక్కజొన్న

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–**ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా శనివారం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలలో పంటలు నేలకొరిగాయి. అదే క్రమంలోని రాఘవపురం గ్రామపంచాయతీ పరిధిలోని కర్నెగూడెం గ్రామానికి చెందిన గొగ్గెల శ్రీనివాసరావు రైతుకు చెందిన మొక్కజొన్న పంట కంకికొచ్చి చేతికొచ్చిన దశలో భారీ ఈదురు గాలులు రావడంతో రెండు ఎకరాల పంట నేలమట్టంమవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని ముక్తకంఠంతో కోరారు.



## బతుకమ్మ సంబరాలు జయప్రదం చేద్దాం



-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న
-నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబురాలు నేటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుపనున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తెలిపారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆశీస్సులతో నేటి నుండి నియోజకవర్గంలోని 5 మండలాల్లో జరగబోయే బతుకమ్మ వేడుకలకు జిల్లా నుండి ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వంలో అమలవుతున్న ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపిన దేవి ప్రసన్న నియోజకవర్గంలో మహిళల కోసం బతుకమ్మ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు మంత్రి పొంగులేటి అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఈనెల 22వ తేదీ పాల్వంచ రూరల్ ఏరియాలో జరిగే సంబరాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, 23వ తేదీ పాల్వంచ పట్టణంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, 24వ తేదీ లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, 25వ తేదీ కొత్తగూడెం పట్టణంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, 26వ తేదీ చుంచుపల్లి మండలంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని ఆదివారం సుజాతనగర్ మండలంలో జరిగే మొదటిరోజు బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరవుతరానికి ఆమె తెలిపారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పొందే మహిళా మణులతో పాటు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల గ్రామ, అనుబంధ సంఘాల మహిళా నేతలు కార్యకర్తలు అత్యధికంగా హాజరై ఈ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేలా చేయాలనీ పిలుపునిచ్చారు. మహిళా కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న అధ్యక్షతన జరిగిన ఈ పాత్రికేయ సమావేశంలో మహిళా నాయకులు హైమావతి, కొల్లు పద్మ, రమాదేవి, సంధ్య, రాజ్యలక్ష్మి, భవాని, అరుణ, రంగమ్మ, వెంకటరమణ, రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ ను పరామర్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)– ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ ను శనివారం వారి స్వగృహంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## ముస్లిం మతగురువుకి ఆర్థిక సహాయం అందజేత

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–పట్టణానికి చెందిన ముస్లిం మతగురువు హాఫీజ్ హస్సన్ పేరుమీదుగా అశ్వారావుపేట ముస్లిం సోదరులు హెల్పింగ్ గ్రూప్ క్రియేట్ చేసి ఆర్థిక సహాయం కోరగా స్పందించి మొత్తం రూ 5,69,159లు అందించారు. హాఫీజ్ జాకీర్, షరీఫ్, అహ్మద్, షాకీర్, నస్రీన్,హుస్సేన్,దార్రుల్ ట్రస్ట్ కొత్తగూడెం తదితరులు ప్రాతినిధ్యం వహించి ఈ మంచిపనికి శ్రీకారం చుట్టారని,హాస్పటల్ లో ఉండగా రూ 3,93,350ఇవ్వగా మిగిలిన మొత్తాన్ని రూ 2,02,809 ఇంటివద్దకు వెళ్లి అందించినట్లు ముస్లిం కమిటీ సదర్ వలి పాషా తెలియచేశారు. ఈ మానవతా దృక్పథంతో మంచి కార్యక్రమానికి సహకరించిన ముస్లిం,హిందూ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:




ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పేదలు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ద్వారకాపురి కాలనీలో అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఇందు పగిలిపోయి పగిలి ఇబ్బంది పడుతున్నారని వారికి నష్టపరిహారం ఇచ్చి మరమ్మత్తులు చేపట్టాలని మంచినీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూములు కుడిసిలేసుకుని ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 30 కేవీ లైన్ తీసివేయాలని ఇంకా అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని పోరాడుతున్న సిపిఐ కు ప్రజలు అండగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మహిళా సమైక్ సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్ కే రంజాన్ బి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి గిరిజన రాజశేఖర్ వైయస్ యూత్ నాయకులు ద్వారకాపురి కమిటీ అధ్యక్షుడు సీమోను కార్యదర్శి వెంకట మాణిక్యం తులసి మాలతి డోజర్ నాగరాజు మహేష్ మంద నాగరాజ్ సత్తెనపల్లి లక్ష్మి శ్రీదేవి ప్రసాదు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకి గురై కౌలురైతు మృతి

– పైనంపల్లి గ్రామంలో ఘటన.శోకసముద్రంలో కుటుంబ సభ్యులు.




తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొమ్మెనపల్లి. వీరన్న తండ్రి చంద్రయ్య వయసు 45 కౌలు రైతు పాము కాటికి గురై మృతి చెందాడు వీరన్న తనకున్న రెండు ఎకరాల భూమితో పాటు మరో 10 ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు ఆదివారం ఉదయం పొలంలో కలుపు మొక్కలు తొలగిస్తుండగా రక్తపింజర పాము కాటు వేసింది. వెంటనే అతను పాములు చంపి కుటుంబ సభ్యులు తో కలిసి పసర వైద్యుని దగ్గరికి వెళ్లి పసరు తాగాడు. వెంటనే అక్కడి నుండి కారులో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు వీరన్నను పరీక్షించిన వైద్యులు అతను మార్గమధ్యంలోనే చనిపోయి ఉంటాడని చెప్పారు. మృతుడికి భార్య మల్లమ్మ కొడుకు మహేష్ కుమార్తె ఉన్నారు.ఇంటి యజమాని చనిపోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది గవర్నమెంట్ తక్షణమే స్పందించి ఆదుకోవాలని చనిపోయిన రైతు బంధువులు కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# షైన్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):



మండల కేంద్రంలోని స్థానిక షైన్ హై స్కూల్ నందు శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పలు రకాల పూలతో బతుకమ్మ లను చేసి జానపద పాటలు, నృత్యాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా షైన్ హై స్కూల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ లను రావినూతల చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరరావు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం సూర్య బ్యూరో:



తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన కొమ్ము ముత్తయ్య కూతురు అద్విత నందనకు నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అత్యవసర శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2లక్షలకు ఎల్ ఓ సీ పత్రం మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధిత కుటుంబానికి.. ఎంపీ రామసహాయం అందజేశారు. ఇటీవల బాలిక తల్లిదండ్రులు ఎంపీని కలిసి..క్రానియల్ రీమోడలింగ్ ఆపరేషన్ చేయించాల్సి ఉందని, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా విన్నవించగా వెంటనే స్పందించి ఈ మేరకు మంజూరు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెదడు ఎదుగుదలకు అనుకూలంగా తల ఆకృతి మార్పు కోసం జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, ఆ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని.. ఆకాంక్షించారు.

# సమర్థవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫరా

–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

–5 స్యాండ్ బజార్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా

–పుష్కలంగా ఇసుక – ఇందిరమ్మ ఇళ్లకు 1,100/– కే మెట్రిక్ టన్ను

–మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ

–జిల్లాలోని స్యాండ్ బజార్ లలో ఇసుక లభ్యతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):

జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (%టీఎస్ఎండీసీ%) ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మం లలో స్యాండ్ బజార్‌లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/– లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్‌లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకు ండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఖమ్మం కమిషనరేట్ వాహనదారులకు ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల సూచనలు..

ఖమ్మం (సూర్య బ్యూరో):



ప్రతి రోజు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, నెంబర్ ప్లేట్స్ అసంపూర్తిగా ఉన్న వాహనాలు ఆపి వాటికి జరిమానా వేసి పాత చలానాలు చెల్లించిన తరువాత పంపడం జరుగుతుంది.బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడిపే బైక్ ని ఆపి వాటికి ఫైన్ వేసి బుల్లెట్ సైలెన్సర్ మార్చిన తరువాతనే బైక్ పంపించడం జరుగుతుంది. పాత బుల్లెట్ బైక్స్ కి కూడ కొత్త సైలెన్సర్ మార్చాల్సి ఉంటుంది.కావున వాహనదారులు తప్పకుండ మీ వాహనాలకు రవాణా శాఖ నిర్దేశించిన రీతిలో నెంబర్ ప్లేట్స్ ఉండేలా మరియు సైలెన్సర్ ఉండేలా చూసుకోగలరు.లేనియెడల పోలీసులు మీ వాహనాలు ఆపినప్పుడు మీ విలువైన సమయం వృధా కావొచ్చును, మీరు వెళ్ళే పనికి ఆలస్యం కావొచ్చును. కాబట్టి అసౌకర్యం కి గురికాకుండా వాహనదారులు అందరూ స్వచ్ఛందంగా మీ మీ వాహనాలకు నెంబర్ ప్లేట్స్, సైలెన్సర్ సరియైన రీతిలో ఉండేలా చూసుకోగలరని ఖమ్మం ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# మొదటి రోజు ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ





ఖమ్మం (సూర్య బ్యూరో):

'ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజాములాయే చందమామ.. పువ్వులను దైవంగా పూజించే బతుకమ్మ సంబురాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నం. భాద్రపద అమావాస్య అంటే మహాలయ అమావాస్య నుంచి మొదలవుతాయి.

చిన్న పెద్ద అనే తేడా లేకుండా జానపద గీతాలతో ఆడుతూ పాడుతూ జరుపుకునే ఈ పండగ నేటి నుంచి మొదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో బతుకమ్మ సంబురాల్లో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు ఖమ్మం జి ఆర్ ఆర్ శ్రీనివాసం గేటెడ్ కమ్యూనిటీ వాసులు ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి ఆడగా, పాటలతో ఆలయాలు, వీధులన్నీ మార్మోగాయి.

## సీఎం సహాయనిధి...పేదలకు వరం...

**– బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని టిపిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరు కాబడిన సీఎంఆర్ఎఫ్ రూ. 2, 53,500 ల చెక్కులను 8 మంది బాధితులకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ప్రజా ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రజా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటపల్లి స్వామి, మండల కాంగ్రెస్ నాయకులు పోటు వెంకటేశ్వర్లు భూక్యా సైదా నాయక్, బీపీ నాయక్, మరీదు శ్రీను, పాసంగులపాటి కోటేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల మహేశ్వరరావు, బానోతు జ్వాలా తదితరులు పాల్గొన్నారు

## సరిహద్దు గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా కట్టడికై చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**– పోలీసుల నిరంతర పర్యవేక్షణ, -బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న**



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు మండలంలోని బోనకల్, చొప్పకట్ల పాలెం,మోటమర్రి, గోవిందాపురం ఏ సరిహద్దు గ్రామాల్లో పోలీస్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు ఆదివారం స్థానిక ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ద్వారా మైనింగ్, పోలీస్ శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఆంధ్ర నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేసే వాహనాలపై కేసులు నమోదు చేయటం, వాహనాలను జప్తు చేస్తామన్నారు, అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వాహనాల ద్వారా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరిహద్దు చెక్ పోస్ట్ లలో మూడు షిఫ్ట్ లలో 24 గంటలు పోలీస్ సిబ్బంది పని చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన వారిపై చర్యలు ఎక్కడ

**-మున్సిపాలిటీ అధికారుల ఆదేశాలు లెక్కచేయని అక్రమార్కులు**
**-వీరి వెనుకున్న షాడో రాజకీయ నాయకుడు ఎవరు**
**-అంబేద్కర్ విగ్రహం వద్ద కాలనీ వాసులు నిరసన**



వైరా సూర్య ఆర్సీ:– ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 14 వ వార్డు ఎన్ హెచ్ 9 ప్రధాన రహదారి పక్కన కొందరు అక్రమార్కులు రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి అక్రమ కట్టడాలు చేపడుతున్నారు. ఈ అక్రమ కట్టడాలు వలన రాజ్యాంగ నిర్మాత , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా, ఆ మహనీయుడు ఆశయాలు తన యొక్క ఆలోచన విధానం ప్రజలు తెలుసుకోకూడదని దురాలోచనతో అంబేద్కర్ విగ్రహానికి అనుకొని భారీ స్థాయిలో కట్టుబడులు నిర్వహిస్తున్నారని. ఇలా నిర్మించే వారిపై తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క విగ్రహం తీసుకువచ్చిన వ్యక్తులు రోజువారి కూలి నాలి చేసుకొని తిని తినక కూడబెట్టుకున్న కొద్ది మొత్తంలో డబ్బులు వేసుకొని ఆ మహనీయుడు ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆలోచనతో అంబేద్కర్ విగ్రహం నిర్మించడం జరిగింది. కూలి పని చేసుకునే వాళ్ళు విగ్రహం ఏర్పాటు చేయటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆ యొక్క విగ్రహం ప్రజలకు కనిపించకుండా భారీ స్థాయిలో అంబేద్కర్ విగ్రహానికి ఆనుకొని ఆర్ అండ్ బి స్థలాన్ని కబ్జా చేసి కట్టుబడులు నిర్వహిస్తున్నారని. వారిపై కలెక్టర్ ఆఫీసులో, పలువురు అధికారులకు ఫిర్యాదులు చేసిన ఇంత వరకు వారి పైన చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఉద్యోగాలు చేస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన వ్యక్తులే ఇలా అంబేద్కర్ ను వ్యతిరేకిస్తూ ఆ మహనీయుడు యొక్క విగ్రహానికి అవమానపరిచే విధంగా అక్రమ కట్టడాలు కట్టడం ఏమిటని పలు కుల సంఘాల నాయకులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఉద్యోగులయుండి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన అధికారులే ఇలా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా కట్టడాలు నిర్మించే వారిపై తక్షణమే పలు శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి

**-అక్రమంగా ఇసుక తరలింపు... భయంతో అతివేగంతో వాహనాలు**
**-తనిఖీలు లేకపోవటంతో మైనర్లే..డ్రైవర్లు**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ ప్రమాదవశాత్తు ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని బుద్దారం పంచాయతీ శివారు లో ఆదివారం తెల్లవారు జామున ఇసుక ట్రాక్టర్ బోల్తాపడింది.దీంతో డ్రైవర్ మృతి చెందాడు... సూర్యాపేట జిల్లాలోని అనంతగిరి మండలం లోని కొత్తగూడెం గ్రామానికి చెందిన వస్త్రం నాయక్ (17) ఇసుక లోడు తో వస్తున్న ట్రాక్టర్ ను బుద్దారం మూల మలుపు వద్ద అతివేగంగా వస్తుండటంతో అదుపు తప్పి బోల్తా కొట్టింది.ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి అక్కడిక్కడ మృతి చెందాడు... కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో మృతదేహాంకు పోస్టుమార్టం నిర్వహించారు. మండలంలోని బుద్దారం పైనంపల్లి రామచంద్రపురం శుద్ధిపల్లి తదితర గ్రామాల్లో ఇసుక సూర్య మండలంలోని బుద్దారం, పైనంపల్లి,రామచంద్రపురం, సుర్దపల్లి తదితర గ్రామాల్లో ఇసుకసూరులు యదేచ్చగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ను స్థానికులు లేదా వివిధ శాఖల అధికారులు ఎక్కడ పట్టుకుంటారోనని భయంతో తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు ముందుగానే పట్ట పగలు ఇసుకను తరలిస్తున్న పట్టించుకోకపోవడంతో చివరకు మైనర్లు కూడా ట్రాక్టర్లు డ్రైవర్లుగా మారుతున్నారు .ఇసుక మాఫియా స్వార్థం కోసం ఓ మైనర్ బలయ్యాడు. అంతేకాకుండా గ్రామాలలో ఇసుక ట్రాక్టర్ల డేక్కుల మోతతో అతివేగంగా నడుపుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శిక్షణలో మీరంతా లిటిల్ ఇండియన్స్..

**-భవిష్యత్తులో మీరు ఫ్యూచర్ ఇండియన్స్..**
**-సెల్ఫ్ డిఫెన్స్ కు కేరాఫ్ మార్షల్ ఆర్ట్స్..**
**-నేటి సమాజంలో విద్యతో పాటు కరాటే కూడా అవసరమే..**
**-చిన్నారుల్లో ఆసక్తిని పెంచే క్రీడ కరాటేనే..**
**-చిన్నారులు ఓర్పుతో కరాటే నేర్చుకుంటే శిక్షణలోనే పరిణితి చెందవచ్చు..**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : చిన్నారులకు విద్యతో పాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఎంతో అవసరం అని, భవిష్యత్ లో ఆత్మసంరక్షణకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని జూబ్లీ క్లబ్ లోచిన్నారులకు కరాటే శిక్షణకు చెందిన బెల్టులు, ధ్రువ పత్రాల బహూకరణ కార్యక్రమంలో సయ్యద్ సాదిక్ అలి ముఖ్యఅతిథిగా



పాల్గొని మాట్లాడారు..కరాటే శిక్షణతో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, శిక్షణలో మీరంతా లిటిల్ ఇండియన్స్ అని, భవిష్యత్తులో మీరు ఫ్యూచర్ ఇండియన్స్.. అని ఆయన అన్నారు. చిన్నారులతో స్నేహంతో పాటు చిన్నారుల్లో క్రమశిక్షణ పెంపొందుతుందని ఆయన అన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ కు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరం అని ఆయన అన్నారు..చిన్నారులకు కరాటే శిక్షణను అందిస్తున్న నిర్వాహకులు ఖాసిం, వారి మిత్రబృందానికి ప్రత్యేక



అభినందలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు ఖాసిం ఆధ్వర్యంలో సయ్యద్ సాదిక్ అలిను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఫునాకోసి షోటోఖాన్ కరాటే ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ కోశాధికారి ఆయం సురేష్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవి వరంగల్, కరాటే ఆర్గనైజేషన్ టెక్నికల్ డైరెక్టర్ షేక్ ఖాసిం, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు..

# సంస్మరణ సభలో టీఎన్జీవో నేతలు





సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మంలోని మంచి కంటి భవన్ నందు ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి ఎస్ డి జియావుద్దీన్ సంస్మరణ సభ లో ఆదివారం టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు జిల్లా టి జి జె ఎస్ సి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి హైట్స్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కార్యదర్శి వినోద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కృష్ణార్జునరావ్ రాష్ట్ర బాధ్యులు అంతోటి తిరుపతిరావు తదితరులు పాల్గొని సార్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించడం జరిగింది.

# డేకేర్ సెంటర్ ని ప్రారంభించిన ఎస్ ఐ.పుష్పాల రామారావు







వైరా సూర్య అర్బీ ః

వైరా మండలం, గన్నవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో డే కేర్ సెంటర్ ను వైరా ఎస్ ఐ.పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత మీ పిల్లలను సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించే ఈ స్టడీ సెంటర్కి పంపించే భాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, డే కేర్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేసిన సంస్థ నిర్వాహకులు ఆదూరి మణి, ఆనందం దంపతులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, మణి మాట్లాడుతూ గన్నవరం గ్రామంలో ఉన్న పేద పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చిన హోమ్ వర్క్ ను ఈ డే కేర్ సెంటర్ లో చేయించడం జరుగుతుందని. అందుకోసం గ్రామంలో డిగ్రీ చదివిన టీచర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా సాయంత్రం సమయంలో పిల్లలకు పౌష్టిక ఆహారం ఉచితంగా అందించడం జరుగుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు పనికి వెళ్ళి సాయంత్రం 6,7 గంటలకు ఇంటికి చేరుకోవడం వలన పిల్లలు బయట రోడ్లపై తల్లిదండ్రులు వచ్చేవరకు తిరుగుచున్న వారు ఈ డే కేర్ సెంటర్ లో మా సంరక్షణలో ఉంటారని వారు తెలిపారు. అందుకొరకు ఇద్దరు టీచర్ లను, ఒక ఆయా ను, నియమించడం జరిగిందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు.అనంతరం ఎస్ ఐ రామారావు ని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమ లో కారుమంచి ప్రమీల, కారుమంచి రాధ, కారుమంచి లేయమ్మ, ఆదూరి ముత్తమ్మ పాల్గొన్నారు.

# రజక వృత్తి దారులను ఆదుకోవాలి - పంతంగి

**-లంకపల్లి గ్రామ రజక వృత్తి దారుల నూతన కమిటీ ఎన్నిక**

**-అధ్యక్షులుగా సూరటి కృష్ణ**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

లంకపల్లి రజక వృత్తి దారుల నూతన గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో రజక వృత్తి దారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెనుబల్లి మండల రజక వృత్తి దారుల సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రజక వృత్తి దారుల సమస్యలపై చర్చించారు. అనంతరం లంకపల్లి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యకులుగా సూరటి కృష్ణ నియమితులైయ్యారు. ఉపాధ్యక్షులుగా గోనెల రామారావు, కార్యదర్శిగా మంచినీల వెంకటేశ్వర్రావు, కోశాధికారిగా గోనెల వేణు, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంతంగి మాట్లాడుతూ..రజక వృత్తి దారులు ఆర్థికంగా వెనుకబడి వున్నారని పేద రజక కుటుంబాలను ప్రభుతం ఆదుకోవాలని కోరారు. ప్రస్తుత కాలంలో వాషింగ్ మిషన్, కరెంట్ ఇస్త్రీ పెట్టెలు, ఎయిర్ ఇస్త్రీ వంటి సాంకేతిక పరికరాల రాకతో రజక వృత్తి కనుమరుగై రజక వృత్తి దారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి పరమైన పని లేక కూలి పనులు చేసుకుని పూట గడుపుకోవలసి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. రజకులంతా ఏకమై రజకుల సమస్యలు, హక్కుల కోసం ఉద్యమించాలని పంతంగి పిలుపునిచ్చారు. లంకపల్లి గ్రామంలోని రజకుల సమస్యలపై నూతన కమిటీ పోరాడాలని వారికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఎన్నికైన లంకపల్లి గ్రామ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నెల 26 వ తేది వీర నారీ ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోగి మోహన్, బోగి మోహనరావు, స్థానిక రజక వృత్తి దారులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడిపూడి శ్రీనివాసరావు ఎన్నిక!



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం జిల్లా పిఆర్టియు కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో కామేపల్లి మండలం నెమలిపురి తండా హెచ్ఎం. గుడిపూడి శ్రీనివాసరావును పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మండల ఉపాధ్యక్షుడిగా జి సత్య నారాయణ ను, మండల కార్యదర్శిగా ఎస్ సుధాకర్ రెడ్డిని ఎన్నుకోవటం జరిగిందని మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు పి. రాములు, టి .వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మండల పి ఆర్ టి యు అధ్యక్షునిగా పనిచేసే మండలంలో పి ఆర్ టి యు సంఘాన్ని బలోపేతం చేయటంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా ఎంపిక చేయటం పట్ల మండల అధ్యక్ష కార్యదర్శులు హర్షం ప్రకటించారు.

## చిన్నారిని పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు మనవడుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. అనారోగ్యానికి గురైన చిన్నారి సత్తుపల్లి లోని ఓప్రవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి డాక్టర్, కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు చీకటి రామారావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం నియామకం చేపట్టాలి

**- నూతన జి.ఎం ఆఫీస్ భవనాన్ని పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

స్థానిక సింగరేణి జి.ఎం కార్యాలయం నూతన భవనాన్ని ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పరిశీలించి సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే సింగరేణి అధికారులు జి.ఎం నియామకం చేపట్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కార్యకలాపాలు ప్రారంభించాలన్నారు. సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 16 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నందున వెంటనే జి.ఎం ఆఫీస్ ప్రారంభించి సత్తుపల్లి లో సింగరేణి ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. అనంతరం సింగరేణి అధికారుల క్వార్టర్స్ నిర్మాణాలు , సింగరేణి కమ్యూనిటీ హాల్ , మరియు కిష్టారం బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ , కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , సంక్షేమ అధికారి దేవదాస్ , సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు రవి , నవీన్ , సత్తుపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు , నడికుల్ల అప్పారావు , ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్ , పొట్టి కిరణ్ , రఫీ , రషీద్ , నరేందర్ , మురళి , రామచందర్ , రాజేందర్ , రాంబాబు , శ్రీకాంత్ , సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ , ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు జలాలతో మండలాన్ని సస్యశ్యామలం చేయాలి

## -ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందజేసిన రైతులు

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**

సీతారామ ప్రాజెక్టు జలాలతో బూర్గంపాడు మండలం సస్యశ్యామలం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మండల రైతులు వినతి పత్రం అందజేశారు. ఆదివారం ఎమ్మెల్యే పాయం కు వినతిపత్రం అందజేసి ఈ సమస్య పరిష్కారం చూపాలని కోరారు. సీతా రామ ప్రాజెక్టు నుంచి పెదవాగుకు నీళ్లు మళ్లించడం వల్ల, రామాపురం, ముసలమడుగు, సారపాక,రెడ్డిపాలెం తదితర గ్రామాలలో సుమారు 2000 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. దీనివల్ల వర్షాధారంతో సంబంధం లేకుండా, ఈ ప్రాంత ప్రజలు, రెండు పంటలు పండించుకోవచ్చని చెప్పారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీతారామ ప్రాజెక్ట్ డిఈ, ఏఈ లతో ఫోన్లో మాట్లాడి, వెంటనే దానికి సంబంధించిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు. స్పందించిన రై తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ స భ్యులు మువ్వా వెంకటేశ్వరరావు (లడ్డా) మాట్లాడుతూ వెళ్లిన వెంటనే స్పందించి,వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కర దిశగా అడుగులు వేసిన



ఎమ్మెల్యే పాయంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సాగునీరు అందించడం వల్ల, బూర్గంపాడు మండల రైతుల గుండెల్లో చిరస్థాయిగా పా యం వెంకటేశ్వర్లు నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాదే వెంకటేశ్వర రెడ్డి, ఎడ మ కంటి రోషి రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి, గల్లా సైదేశ్వరరావు, మదమంచి మాధవరావు, తంగళ్ళ ముత్తయ్య, పాయం కృష్ణ, పాల్గొన్నారు.

# అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన కొక్కుల సాయికృష్ణ పల్లవి దంపతుల కుమారుని అన్నప్రాసన వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు. చిరంజీవి పూర్వాన్స్ కుమార్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, పాతర్లపాటి వెంకయ్య, చెరుకుమల్లి నవీన్ కుమార్, జల్లిక రాధాకృష్ణ, సోబ్బన్ని లాలయ్య, కొక్కుల సూర య్య, చీమలపాటి పృథ్వి, కంచిపోకు రాజశేఖర్, వారణాసి రాజయ్య, సాయి, చర్ల నాగరాజు, మిరియల సాయికిరణ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు





**కొత్తగూడెం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)-**

జిల్లా కేంద్రంలో, మండలలోని గ్రామ పంచా యతీ పరిధి, లోని వివిధ గ్రామా లలో ఆదివారం ఎంగిలిపూల బతు కమ్మ వేడుకలను మహిళ లు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామునుండే చిన్న, పెద్ద తేడా లేకుండా తంగేడు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుటలో పోటీపడ్డారు. చిన్న..పెద్దా తేడా లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆట,పాటలతో మహిళలు వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడు కలు నిర్వహించారు. తెలంగాణా సంస్కృతి,సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మను తొమ్మిది రోజులు ప్రత్యేకమైన పేర్లతో పిలుస్తారు. తొలిరోజు ఎంగిలి బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ,ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఏ ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ చివరగా తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. తొమ్మిదో రోజు దసరా పండగ ముందు వచ్చే సద్దుల బతుకమ్మను అత్యంత పెద్దగా పేర్చి తమ భక్తిని చాటుతారు. ఊరిలోని ఆడపడుచులందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలను పాడి మేళ తాళాలతో ఊరేరింపుగా గంగమ్మ ఒడిలోకి చేర్చుతారు.

# నారాయణ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం జమ్మిబండ నారాయణ స్కూల్ లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు . పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను విద్యార్థులు , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలసి పేర్చి సాంప్రదాయ పాటలు పాడుతూ , నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత రంగులమయం చేశారు . ఈ సందర్భంగా ఏజీఎం రామ్‌కీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక . ప్రకృతిని స్మరించుకునే ఈ పండుగ ద్వారా చిన్న వయసులోనే పిల్లలకు మన సంప్రదాయాల విలువలు అర్థమవుతాయి . నారాయణ స్కూల్స్ ఎల్లప్పుడూ సంప్రదాయాలను ముందుంచి , విద్యార్థులకు సాంస్కృతిక చైతన్యం కలిగించే కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుంటాయి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్.ఐ క్రాంతి , ప్రిన్సిపాల్ రేఖ , కోఆర్డినేటర్లు ప్రవీణ్ , వినోద , నీలిమ , వీపీ రమ్య , శోభా రాణి , ఏ డి షరీఫ్ , ఏఓ నరసింహారావు మరియు పి ఇ టీ వీరు లు పాల్గొని విద్యార్థులను అభినందించారు .

# విజయనగర్ కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ప్రాంగణంలో తొలి రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి . పెద్ద ఎత్తున మహిళలు హాజరై బతుకమ్మలతో ఆడి పాడి కోలాటాలతో నృత్యం చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య శాస్త్రి , సహాయ కార్యదర్శి చంద్ర వీరభద్రరావు , కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ , మహిళలు గిరిజ , అహల్య , జ్యోతి , శ్రావణి , భావన , ఉష , సునంద తదితరులు పాల్గొన్నారు .

# బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

## -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**

పూలను దేవతగా కొలిచే పండుగ బతుకమ్మ అని బతుకమ్మ పండుగ ప్రజల, మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీని వాసరావు అన్నారు. తెలంగాణ సా ంస్కృతి సాంప్రదాయాలకు ఔన్న త్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డలకు ఆత్మగౌరవం పెంచే పండుగ అన్నారు. తొమ్మిది రోజులు మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా,వైభవంగా ఆడి పాడాలని కొత్వాల అన్నారు.

# కొమరం భీం కాలనీవాసుల పాదయాత్ర ఆవాజ్

-సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ సంపూర్ణ మద్దతు
-సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**-మండల పరిధిలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతంలో సుమారు ఐదు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం స్థల హక్కు పత్రము, వారి ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేయాలని ఈనెల 22న సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వాసుల పాదయాత్ర సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆవాజ్ పట్టణ కార్యదర్శి, సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వేసుకొని బతుకుతున్న వారికి ప్రభుత్వం గుర్తించడంలో వైఫల్యం చెందుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి స్థలం ఇల్లు ఇస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం పూర్తిగా వైపని చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని పోరాటాలు చేసిన పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా ఉండటం లేదని వారు అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతిని తక్షణమే కొమరం భీం కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు.

# ఆన్‌లైన్ లోటుపాట్లను సవరించండి

-మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



కొత్తగూడెంఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకమునకు దరఖాస్తు చేసుకునే ఓబిఎంఎంయస్ పోర్టల్‌లో గల లోటుపాట్లను వెంటనే సరిచేయాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 21-55 సంవత్సరాల ఒంటరి మహిళలు, వితంతులు, విడాకులు పొందినవారు, వికలాంగ మహిళలు ఈ పథకానికి అర్హులని పేర్కొనగా, ఆన్లైన్ పోర్టల్ 45-55 సంవత్సరాల మహిళలకు మాత్రమే అర్హత చూపిస్తూ దరఖాస్తులను తిరస్కరిస్తోందని, అలాగే తండ్రి ఆధార్ కార్డు నంబర్ నమోదు తప్పనిసరి చేయడంతో, తమ తండ్రుల ఆధార్ లేని మహిళలు ఈ పథకం ద్వారా రూ.50వేలు రుణ సహాయం పొందటానికి దరఖాస్తు చేసుకోలేక పోతున్నారన్నారు.ఈ లోటుపాట్లు అర్హులైన వితంతు, ఒంటరి,వికలాంగుల మైనారిటీ మహిళల సాధికారతకు అడ్డంకిగా నిలుస్తున్నాయని, వీటిని తక్షణం సవరించాలని యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏలూరు జిల్లా లక్ష్మీపురంలో వక్క తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - రైతు బిడ్డగా... చిన్ననాటి నుండి వ్యవసాయంపై మక్కువతో వ్యవసాయ రంగంలో ఎన్నో మెలకువలను వశం చేసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే దిశలో రైతుల కుటుంబాలు ఆనందంగా బ్రతకడానికి పామాయిల్ పంటలను అభివృద్ధి చేసి రైతు బాంధవుడుగా నిలిచిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తిరుగు ప్రయాణంలో ఏలూరు జిల్లా లక్ష్మీపురం గ్రామంలో వక్క తోటలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పామాయిల్ సాగు తో పాటు అంతర్ పంటలుగా వక్క, కోకో పంటలను పరిశీలించి సాగు చేస్తున్న రైతులతో కాసేపు ముచ్చటించారు. పామాయిల్ చెట్ల కంటే వక్క చెట్లు ఎత్తుగా పెరగడం వలన పామాయిల్ మొక్కలు పెరుగుదలకు హని వాటిల్లుతుందా అనే విషయంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుతో పాటు వక్క పంట వేయడం వలన ఎటువంటి హాని కలగదని తెలుసుకున్న ఆయన తెలంగాణ ప్రాంతంలో కూడా ఇటువంటి అంతర పంటలను రైతులు సాగు చేసుకుని వ్యవసాయ రంగంలో అన్ని విధాల రైతుల అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. వక్క పంట పరిశీలనలో మంత్రి తుమ్మల తో పాటు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు



మణుగూరు ఆర్.సి,సూర్య (మేజర్ న్యూస్)- మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాల నేపథ్యంలో మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాలతో సి ఐ నాగబాబు, ఎస్సై రంజిత్ లు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సరిగ్గా 21 ఏళ్ల క్రితం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనేక పేర్లతో సాయుధ పోరాటాలు చేస్తున్న విప్లవ పార్టీలన్నీ 2004,సెప్టెంబర్ 21న మావోయిస్టు పార్టీగా ఏర్పడిన రోజు కావడంతో మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలకు పిలుపునిచ్చింది. మణుగూరు పట్టణానికి గోదావరి ఆవలి ఒడ్డున ఉన్న చర్లతో పాటు ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దు ఆటవీప్రాంతం విస్తరించి ఉడడంవలన పోలీసులు తనిఖీలు చేపట్టారు.

### మర్కోడులో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలతో పాటు మర్కోడు పరిధిలోని బొడ్రాయి సెంటర్,రామాలయం, కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో,జిన్నెలగూడెం గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో నృత్యాలు వేశారు.



## దశ దిన కర్మలకు బియ్యం వితరణ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం గడ్డంపల్లి గ్రామంలో రెడ్డి మల్ల సావిత్రి (72) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణం తో మరణించగా ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయం గా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి నగేష్, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామచంద్ర పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ రామచంద్ర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేణు కిరణ్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఎంతో ఉత్సాహంగా నృత్యాలు వేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు వేణు కిరణ్ విద్యార్థులకి ముందస్తు బతకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మకు ప్రత్యేకమైన స్థానం ఉందని, మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను పేర్చుకొని ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటారని, ప్రతి గ్రామ వీధుల్లో బతుకమ్మ సంబరాలు జరుగుతాయని, విద్యార్థి దశ నుంచి బతుకమ్మ ప్రాముఖ్యత తెలంగాణ సంస్కృతి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### మర్కోడులో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలతో పాటు మర్కోడు పరిధిలోని బొడ్రాయి సెంటర్, రామాలయం, జిన్నెలగూడెం గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో నృత్యాలు వేశారు.



# ఆడబిడ్డల వేడుకపై అంతులేని నిర్లక్ష్యం

-మహిళలకు మొదటి రోజు చేదు అనుభవం, నిరాశతో మహిళలు
- తెలంగాణ అంటేనే బతుకమ్మ
- నిధులు లేక బతుకమ్మ ఏర్పాట్లు చేయలేదా.?
- ఎంగిలిపువ్వు బతుకమ్మలో కనపడని ఉత్సాహం
- ఆడబిడ్డలను నిరుత్సాహపరిచిన అధికారులు.!
-చిన్న బోయిన ఆడబిడ్డలు
- మాటలే తప్ప చేతల్లేవంటూ మండిపాటు
-రెండు పంచాయతి కార్యదర్శులు ఏమయ్యారు.?



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -తెలంగాణ రాష్ట్రం లోని మహిళల గొప్ప పండుగకు అంతులేని నిర్లక్ష్య ధోరణిలో అధికారులు ఉన్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా బతుకమ్మకు ఏర్పాట్లు అంగరంగ వైభవంగా చేసి మహిళను సంతోషంగా ఈ బతుకమ్మ పండుగను నిర్వహించుకునేలా చేసేవారు అని మహిళలు పేర్కొంటున్నారు. కానీ ఈ సంవత్సరం మహిళలకు ఆవకాయ గింజంత కూడా బతుకమ్మ ఏర్పాటు చేయలేదని మహిళ ఆరోపించారు. రామాలయ ప్రాంగణంలోని ఇరుకుగా అసౌకర్యంగా ఉన్న ప్రదేశంలో అసంతృప్తితో మహిళలు బతుకమ్మ పండగ నిర్వహించారు. ఎంగిలిపువ్వు బతుకమ్మలో మహిళ ముఖంలో కనపడని ఉత్సాహం, ఆడబిడ్డల నిరాశపర్చిన అధికారులు బాధతో ఎంగిలిపువ్వు బతుకమ్మను మహిళలు నిర్వహించుకున్నారు. నిధులు లేక బతుకమ్మ ఏర్పాట్లు చేయలేదా.? దీనివల్ల ఏర్పాట్లు చేయలేదు దీనికి మండల ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేదా.? బతుకమ్మ అంటే అధికారులకు అవసరం లేదా అనే ప్రశ్నలు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లు అధికారులకు ఇష్టం లేదా. తెలంగాణ బతుకమ్మ అంటే తెలంగాణ రాష్ట్రానికి ఒక పేరు తెచ్చిన పండుగ, ఇలాంటి పండుగకు ఏర్పాట్లు చేయడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకని మహిళలు ప్రశ్నిస్తున్నారు.? ప్రజా పాలనలో బతుకమ్మ ఏర్పాట్లకు భంగం ఏర్పడింది అని అని మహిళ ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే సొంత ఇలాఖలో మండల కేంద్రంలో బతుకమ్మ ఏర్పాట్లు నోచుకోలేదని దీనిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టరా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

## గ్రేటర్ ఎక్సెలెన్సీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం





సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్ ) గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు గ్రహిత టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సుజాతనగర్ లోని వారి నివాసంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలకు చిరునామా, నమ్ముకున్న కార్యకర్తలకు అండగ ఉండే నాగా సీతారాములు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని అభిలాశించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా కోర్ట్ నియాయవాదులు తెల్లబోయిన రమేష్, వేల్పుల సుధాకర్, నన్నెబోయిన రాంబాబు, ఇమ్మడి రవి, ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అమదగాని జయప్రకాష్, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన. లక్ష్మణ్, ఓబీసీ నాయకులు బొబ్బల. వెంకట్ యాదవ్, రవికాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు తేజావత్ శ్రీను, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

-తీరొక్క పూలతో పూజలు.
-బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు.
-ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆదివారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. టేకులపల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ, 'చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.టేకులపల్లి బస్టాండ్ సెంటర్, కోదండ రామాలయం ఆవరణంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని బతుకమ్మ ఆడారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మ కుంటలో మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక అధికారులు, పంచాయతీ కార్యదర్శి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ వేడుకల్లో టేకులపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను ఆదివారం నిర్వహించారు. రెనోవా హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 234 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలోఈ సూపర్ స్పెషలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.విశ్వమేధ , సైకియాట్రిస్ట్ , డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్ , మెయిన్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే దసరా బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు తెలిపారు. మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని,తొమ్మిది రోజుల పాటు సాగే ఈ తీరొక్కపూల వేడుకను మహిళలు ఆనందోత్సాహాల నడుమ ఆటపాటలతో జరుపుకోవాలని కోరుకున్నారు.బతుకమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే చంద్రావతి కోరుకున్నారు.

## డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో స్వచ్ హి సేవ కార్యక్రమం




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) స్వచ్ హి సేవా కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవి పల్లి లోని రామచంద్ర డిగ్రీ కాలేజీ నందు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైఫిల్ షూటింగ్ మరియు హాకీ పోటీలను నిర్వహించారు. అనంతరం హాకీ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏపుగ పెరిగిన చెత్తను,పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో రైఫిల్ షూటింగ్ కోచ్ నబి, హాకీ కోచ్ ఇమామ్, కరాటే కోచ్ శ్రీధర్, జూడో కోచ్ ఉదయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ గుడిలో నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**-భక్తుల సౌకర్యార్థం అన్ని వస్తువులు ఏర్పాటు.**
**-25 మంది ప్రత్యేక సెక్యూరిటీ గార్డ్స్ తో బందోబస్తు ఏర్పాటు.**
**- విలేకరుల సమావేశంలో చైర్మన్ నాగేశ్వరరావు ఈవో రజనీకుమారి వెల్లడి**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- మండల పరిధిలోని కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఈ నెల 22 నుండి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములు వైభవంగా నిర్వహించబడుచనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, ధర్మకర్తల మండలి వారు తెలిపారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ 22 నుండి అక్టోబర్ 3 వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించబడునన్నారు. ఉత్సవాలకు సంబందించిన దేవాలయం గోపురంకు, ఆలయం పైన చుట్టప్రక్కలా, దేవాలయం ముందు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయుట, లైటింగ్ బోర్డ్ ఏర్పాట్లు, ఎల్.ఇ.డి.లైట్లు ఏర్పాట్లు, రంగులు, సున్నాలు, జిల్లా నలుమూలల ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఉత్సవాలు మొదటి రోజు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దంపతుల చేతుల మీదుగా కలశ స్థాపనతో ప్రారంభం అవుతాయాన్నారు. మొదటి రోజు దేవాలయం వెలుపల, చుట్టు ప్రక్కలా వివిధ రకాల పూలదండలతో, మామిడి, అరటి, కొబ్బరి ఆకులతో అందంగా అలంకరణ చేయుటకు, ఉత్తవాలను ఖమ్మంకు చెందిన అవధానుల శివసంతోష్కుమార్ శర్మ, ఋత్వికుల ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. ఉత్సవాల్లో మొదటిరోజు శ్రీ శివాలయంలో లక్షబిల్వార్చన బాలపూజలు జరుపబడును. 2వ రోజు శ్రీ ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం, 3వ రోజు కార్యసిద్ధి గణపతి పూజ నిర్వహించబడును. ఉత్సవాల్లో 4వ రోజు అశ్వద్దనారాయణ కళ్యాణం, 5వ రోజు అమ్మవారికి అష్టోత్తర కలాషాభిషేకం, 6వ రోజు ఆంజస్వామివారికి సహస్రనామవల్లి అర్చన (తమలపాకులు) నిర్వహించబడునని తెలిపారు. 7వ రోజు నవగ్రహపూజలు, 8వ రోజు మూలా నక్షత్రం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, 9వ రోజు శ్రీ శివాలయంలో శ్రీ సుబ్రమణ్యేశ్వర, కాలభైరవ స్వామివార్లకు పంచామృతాభిషేకం, అష్టోత్తరశతనామార్చనలు నిర్వహించబడును. ఉత్సవాల్లో 10వ రోజు దంపతిపూజ, సుహాసినిపూజ, సాయంత్రం సహస్రదీపాలంకరణ నిర్వహించబడునని, విజయదశమి పురస్కరించుకొని 25 మంది ప్రత్యేక సెక్యూరిటీ సిబ్బందిని, వాహనపూజలు, ఇతర పూజ కార్యక్రమముల నిమిత్తం 25 మంది అర్చకులను ఏర్పాటు చేయుట జరుగునన్నారు. దసరా రోజున అమ్మవారి గ్రామసేవ (ఊరేగింపు) ముందు ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా కోలాట నృత్యం, వివిధ వేషాధారణలు, కర్రలపై నడిచే వారు, ప్రత్యేక బాణసంచా తదితర ఏర్పాట్లు చేయుటకు చర్యలు గైకొనబడుచున్నవన్నారు. ఉత్సవాల 11 రోజులకు బందోబస్తు గూర్చి పోలీస్ వారికి మరియు మెడికల్ క్యాంప్ గూర్చి వైద్యశాఖ వారికి లేఖలు పంపించుట జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి, పారిశుద్యం ఏర్పాట్లు చేయటకు చర్యలు గైకొనబడుచున్నవని, ఉత్సవాల అనంతరం అక్టోబర్ 3న సామూహిక శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నప్రసాద వినియోగం నిర్వహించబడునని తెలిపారు.

# దూర ప్రాంతాలకు వెళ్లే గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియపరచండి..

**-యస్ఐ సాయి కిషోర్ రెడ్డి**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- దసరా పండుగ సందర్భంగా పాఠశాలలకు, పలు శాఖల ఉద్యోగస్తులకు ప్రభుత్వ సెలవులు ప్రకటించడంతో సెలవులు సందర్భంగా దసరా పండగకు వేరే గ్రామాలకు బంధువులు ఇళ్లకు వెళ్లే స్థానికులు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని స్థానిక యస్ఐ సాయి కిషోర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఇళ్లల్లో ఎవరు ఉండకుండా తాళం వేసి వెళ్లే ఇంటి సమాచారాన్ని పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలని, దీనివలన దొంగతనాలు జరగకుండా పోలీస్ పహారా పెంచడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ క్రమంలోనే విజయదశమి సందర్భంగా నవరాత్రులకు అమ్మవారి విగ్రహాలు పెట్టే మండపాలకు తప్పనిసరిగా పోలీసువారి అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ దిశలోనే మండల ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# ప్రజలకు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే దసరా బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు తెలిపారు. మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని,తొమ్మిది రోజుల పాటు సాగే ఈ తీరొక్కపూల వేడుకను మహిళలు ఆనందోత్సాహాల నడుమ ఆటపాటలతో జరుపుకోవాలని కోరుకున్నారు. బతుకమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే చంద్రావతి కోరుకున్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**- తీరొక్క పూలతో పూజలు**
**-బతుకమ్మ పాటలతో ఆడి పాడిన మహిళలు**
**-ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు**



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ చంద్రుగొండలో ఆదివారం సాయంత్రం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర తొలి పండుగ అయిన బతుకమ్మ పండుగలో భాగంగా తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మహిళలు ఒకచోట చేరి ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ, చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.., అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. రావిచెట్టు బజారు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పలువురు పాల్గొన్నారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేత గిరిబాబు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - నియోజకవర్గ ప్రజలకు భారత రాష్ట్ర సమితి పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తెలంగాణ అస్తిత్వానికి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని, ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన దసరా బతుకమ్మ సంబరాలను నియోజకవర్గ ప్రజలు సంతోషాల నడుమ జరుపుకోవాలని తెలిపారు. తొమ్మిది రోజులు గ్రామాల్లో ఆడపడచులు ఎంతో భక్తి శ్రద్ధలతో రంగు రంగుల పూలతో బతుకమ్మను సుందరంగా అలంకరించి కోలుచుకుని తమ భక్తిని చాటుకుంటారని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు జరుపుకునే ఏకైక పూల పండుగగా బతుకమ్మ ప్రసిద్ధి గాంచిందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అనందోత్సాహల నడుమ దసరా ఉత్సవాలను జరుపుకోవాలని లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు.

# కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**-234 మంది రోగులకు పరీక్షలు**
**-కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో తదితర విభాగాల్లో సేవలు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను ఆదివారం నిర్వహించారు. రెనోవా హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 234 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలోఈ సూపర్ స్పెషలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.విశ్వమేది , సైకియాట్రిస్ట్ , డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్ , మెయిన్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- బతుకమ్మ పండుగ కానుకగాహా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, హాపాల్వంచ పట్టణ అధ్యక్షులు బట్టు మంజుల,పబిఆర్ఎస్ వి విద్యార్థి విభాగం పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ డిమాండ్ చేసారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఏర్పాట్లు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని బతుకమ్మ గాట్లు వద్ద ఏర్పాట్లు శూన్యమని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు తెలంగాణ అంటే బతుకమ్మ బతుకమ్మ అంటే తెలంగాణ అనే విధంగా దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పారని అదేవిధంగా మహిళలకు పెద్దపీట వేసి ఎన్నో పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల విషయంలో ఫెయిల్ అయిపోయిందని, మహిళలకు కానుకగా ఇచ్చే చీరలు కూడా ఇవ్వట్లేదని విమర్శించారు. అదేవిధంగా ఈ బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న ఆరుగారంటీలో భాగమైన మహిళల హామీలు, ప్రతి మహిళకు ఇస్తామన్నా రూ 2500 వితంతు పించెను, తులం బంగారం, మహిళా విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను కానుకగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఆందళోనలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-గుండాల మండల కేంద్రంతో పాటు 11 గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజామునుండే చిన్న, పెద్ద తేడా లేకుండా తంగేడు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుటలో పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**- రాష్ట్ర నాయకులు వనమా రాఘవ**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- ప్రపంచంలోనే అత్యంత పురాతన చరిత్ర కలిగిన పండుగ బతుకమ్మ అని, బతుకమ్మ పండుగ తెలంగాణ చరిత్రకు,సంస్కృతికి అద్దం పడుతుందని రాష్ట్ర నాయకులు రాఘవ తెలిపారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలు అయ్యి, రెండవరోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నానా బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. చెరువులో బతుకమ్మను నిమజ్జనం చెయ్యటం ద్వారా అనేక ఔషధ గుణాలు ఉన్న పుష్పాలు నీటిలో కరిగి అందులో ఉన్న క్రిమి కాటకాలు, బాక్టీరియా, వైరస్ లు చనిపోతాయని. శుద్ధి అయిన నీరు ప్రజలు మరల వాడుకుంటారని. ప్రతి ఏటా నీటిని శుద్ధిచేసే కార్యక్రమం ప్రకృతి నీ కాపాడుకోవటమే అని రాఘవ తెలిపారు. కొత్తగూడెం నియోజక వర్గ ప్రజలకు బతుకమ్మ పండుగ కొత్త వెలుగులను నింపాలని అది పరాశక్తి అయిన దుర్గమ్మను వేడుకుంటున్నట్లు తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను విమర్శించే నైతిక హక్కు సిపిఎం నాయకులకు లేదు

## – టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మధిర నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీ గానీ, ఆ నాయకులకు గానీ లేదని టిపిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు అన్నారు. ఆదివారం బోనకల్ లోని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సిపిఎం పార్టీ తన ఉనికి చాటుకోవడం కోసమే తెలంగాణ రాష్ట్రంలోని మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్న అభివృద్ధి ప్రదాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపై ఆరోపణలు చేయటం ఆ పార్టీ నాయకులకు తగదని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా చేయటమే భట్టి విక్రమార్క ధ్యేయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కాంగ్రెస్ పార్టీ వారికే నా! అని మల్లు భట్టి విక్రమార్క పై అవాకులు, చవాకులు పేలిన సిపిఎం నాయకులకు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్ల మంజూరు జరుగుతుందని, మొదటి దశలో అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్నారని, చేసే ప్రతి పనిలో ఎక్కడో ఒకచోట చిన్న లోపం ఉంటుందని, అటువంటి లోపాన్ని అడ్డం పెట్టుకొని సిపిఎం నాయకులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బోనకల్ మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా లక్ష్మీపురం రెవెన్యూ గ్రామంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో పార్టీలకతీతంగా ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సిపిఎం నాయకులు భట్టి విక్రమార్కను కొనియాడిన సంగతి మరిచిపోయారా! అని గుర్తు చేశారు. గత దొరల ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజల పక్షాన నిలబడి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి ప్రజా పాలనకు నాంది పలికిన భట్టి విక్రమార్క పై సిపిఎం నాయకుల




ప్రేలాపనలు అవివేకమన్నారు. ఓ పక్క రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగుతుంటే మీ స్వార్థ రాజకీయాల కోసం, ఉనికి కోసం పాదయాత్రలు చేపట్టడం దారుణం అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మున్ముందు మరెన్నెన్ని విమర్శలు వచ్చిన వాటిని దాటుకొని ముందుకు వెళ్తారన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు, మరీదు శ్రీనివాసరావు, నల్లమోతు సత్యనారాయణ, భూక్య భద్రు నాయక్, కందుల పాపారావు, షేక్ దస్తగిరి, బోయినపల్లి నరేష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

## – గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం కాంగ్రెస్ లో చేరికల జోరు

## –మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 40 కుటుంబాల చేరిక

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి పెరుగుతున్నది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం వివిధ పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు,



అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురు చేరిక కండువా కప్పి చేర్చుకున్న

## –బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




వివిధ గ్రామాల నుంచి ఆదివారం బిజెపి పార్టీలో చేరారు.మండలం లోని మండ్రాజుపల్లి లో గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.వీరికి మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పార్టీ జెండాను కప్పి సాదారంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష,భూలక్ష్మి, కాశయ్య,వేణుబాబు, మూడు రమేష్,క్రాంతి, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# కేజీకేఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి...

## – సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ రావు...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ రావు అన్నారు .మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో కేజీకేఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం నాయకులు కొండం కరుణాకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బోడపట్ల సుదర్శన్ రావు మాట్లాడుతూ...ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్ లో సోమవారం జరిగే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు.వృత్తి చేసే గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని,ఎన్నికల హామీ ప్రకారం పెన్షన్ 4000 కు పెంచాలని,50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని,గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని,బెల్ట్ షాపులు నిరోధించాలని,ప్రతి సొసైటీకి కమ్యూనిటీ భవనం నిర్మించాలని తదితర హామీల సాధనకై కేజీకేఎస్ కృషి చేస్తుందన్నారు.నేడు జరిగే మహాసభలో పలు అంశాలు చర్చించి




భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎంవి.రమణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా,పలువురు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బోడపట్ల వెంకన్న,ఆలూరు కోటయ్య,జలగం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి ఖమ్మం ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**





శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో తో ఖమ్మం వికాస తరంగణి ఆధ్వర్యంలో ఆదివారం మహాలయ పక్షంలో వచ్చే అమావాస్య సందర్భంగా పితృదేవతల ప్రీత్యర్థం మహా అన్నదానం కార్యక్రమం జడ్పీ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా రామానుజ జీయర్ స్వామి వారి చిత్రపటానికి పూలమాలవేసి హారతి ఇచ్చి అన్నదానం కార్యక్రమాన్ని వికాస్ తరంగణి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పోలస్ శ్రీనివాసరావు దంపతులు ప్రారంభించారు . సుమారుగా 650 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో పారేపల్లి లక్ష్మీనారాయణ , నాగమణి , ఉషా కన్య , రాధా , రమాదేవి తదితరులు పాల్గొన్నారు .